క్లుప్తంగా

తాళ్లమ్మతల్లికి విశేష పూజలు



ప్రత్యేకాలంకరణలో తాళ్లమ్మతల్లి

దక్కిలి : మండలంలోని దగ్గవోలు గ్రామ దేవత తాళ్లమ్మతల్లికి సోమవారం విశేష పూజలు చేశారు. నూతనంగా అమ్మవారికి ఆలయం నిర్మించిన సందర్భంగా కుంభాభిషేక ఉత్స వాల్లో భాగంగా పూజలు, అన్నదానం నిర్వహిం చారు.

పోలీసుస్టేషన్ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న సీఐ రామకృష్ణ

దక్కిలి : స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సోమవారం వెంకటగిరి సీఐ రామకృష్ణ తనిఖీ చేశారు. రికా ర్డులను పరిశీలించి కేసుల వివరాలను తెలుసు కున్నారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్క రించాలని ఎస్ఐ నాగరాజును ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని సూచించారు.

ఎంఈఓకు సత్కారం



వెంకటసునీల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కోట : మండలం నుంచి ఇందుకూరుపేటకు బదిలీపై వెళుతున్న ఎంఈఓ వెంకటసునీల్‌ను సోమవారం పలువురు అధికారులు, ఉపాధ్యా యులు ఘనంగా సత్కరించారు. ఆయన స్థానంలో దొరవారిసత్రం నుంచి మస్తానయ్య బదిలీపై వస్తున్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న సీఈ రమేష్‌కుమార్

కోట : మండలంలోని చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆర్‌అండ్‌బీ క్వాలిటీ కం ట్రోల్ అధికారులు పరిశీలించారు. ఈ సం దర్భంగా రూ.12.5కోట్లతో సాగుతున్న గూడూరు- దుగరాజపట్నం రోడ్డు పనులను క్వాలిటీ కంట్రోల్ సీఈ రమేష్‌బాబు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ రమేష్‌కుమార్, ఈఈ గీతావాణి, రామాంజనేయులు పాల్గొన్నారు.

భూ పట్టాల మంజూరుకు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజా సంఘాల నేతలు

దక్కిలి: మండలంలో దళితులు, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మం జూరు చేయాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ గద్దల మునెయ్య కోరారు. సోమవారం ఈమేరకు తహసీల్దార్ రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. అలాగే మార్లగుంట, డి.ఉ ప్పరపల్లి గ్రామాల్లో ఎస్టీలు సాగు చేస్తున్న భూములకు అటవీహక్కుల చట్టం కింద పట్టాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నేత శీనయ్య పాల్గొ న్నారు.

ఎంఈఓ-2గా మల్లికార్జునరావు



ఎంఈఓకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

తడ: ఎంఈఓగా మల్లికార్జునరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఆయ నకు అభినందనలు తెలిపారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

దొరవారిసత్రం : మండలంలోని ఉచ్చూరులో గ్రామ దేవత పోలేరమ్మ జాతర సందర్భంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. బుధవారం వరకు జాతరను పురస్క రించుకుని విశేష కార్యక్రమాలు జరిపించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిత

- అట్టహాసంగా 'జగనన్న ఆణిముత్యాలు'
- ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు బహుమతులు
- ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న వక్తలు



గూడూరు : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ సాయినాథ్

గూడూరు : విద్యార్థులు ఉన్నతంగా విద్యను అభ్యసి స్తేనే ఉజ్వల భవిత సాధ్యమని గూడూరు మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ తెలిపారు. సోమ వారం పట్టణంలోని సీఎస్ఎం పాఠశాల్లో నిర్వహించిన జగ నన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్క రించి బహుమతులను అందజేశారు. కమిషనర్ మాట్లా డుతూ పిల్లలు కష్టపడి కాకుండా ఇష్టపడి చ దువుకో వాలని సూచించారు. ప్రధానోపాధ్యాయు డు శ్రీని వాసులు, పీఈటీ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

నాయుడుపేట : పట్టణంలోని అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కిం ద విద్యార్థులకు ప్రిన్సిపల్ మల్లికార్జున చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. పదో తరగ తిలో ప్రతిభను కనబరచిన ఎస్.ఈశ్వర్‌కు రూ. 3వేలు, బి.నితీష్‌కు రూ.2వేలు, బి.వెంకటేష్‌కు రూ. వెయ్యి నగదును అందించారు. ఉపాధ్యాయులు మల్లిఖార్జున, నాగేశ్వరరావు, డీరాజశేఖర్,బందిల శేఖర్‌బాబు, వెంకటక్రిష్ణయ్య తదితరులు వున్నారు. అలాగే పుదేరులో ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి చేతు లమీదుగా జగనన్న ఆణిముత్యాలు కింద ఏ. సు స్మిత, వి.స్పందన, ఎం.తేజస్వినికి నగదు బహు మతులు అందించారు. కార్యక్రమంలో విద్యా కమి టీ చైర్మన్ స్వరూప, ప్రధానోపాధ్యాయుడు ఆదేరు సుధాకర్, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, బాలసుబ్ర మణ్యం, మునిసుబ్బులు, బాస్కర్, అల్లెయ్య పాల్గొ న్నారు. గొట్టిప్రోలు ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు ఎల్.ధనశేఖర్, ఎస్. కిషోర్, ఏ.ప్రసన్నకుమార్‌కు నగదు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయుడు పూండ్ల రవీం ద్రయ్య, ఎంపీటీసీ సభ్యుడు పల్లమాల రామిరెడ్డి, సర్పంచ్ రమణయ్య పాల్గొన్నారు.

దక్కిలి: స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు జి.కరుణ, జయశ్రీ, నందినికి నగదు బహుమతులను అంద జేశారు. జెడ్పీటీసీ సభ్యులు కలిమిలి రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు మరింత ఉన్నతంగా రాణించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రోత్సాహకాలను అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గోను రాజశేఖర్, ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు వెంటరమణమ్మ పాల్గొన్నారు.

దొరవారిసత్రం : మండలంలోని పూలతోట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో ఉత్తమ మార్కు లు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు కృ ష్ణయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ చేతులమీదుగా విద్యార్థులు వి.ప్రవల్లిక, పి.నందకిషోర్, ఏ.నంద కిషోర్‌కు నగదు బహుమతులు అందించారు.

తడ : స్థానిక కేజీబీవీలో జగనన్న ఆణిముత్యాలు కిం ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరిం చారు. తడకండ్రిగ, తడ సర్పంచ్‌లు తుమ్మా జయ ప్రద, కె.ఆర్ముగం చేతుల మీదుగా పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తేజిత, సంజన, శరణ్యలకు నగదు బహుమతులు అందజే శారు. అలాగే ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పి.హిమను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిప ల్ శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ నేత శశికుమార్ పాల్గొ న్నారు.

చిల్లకూరు : స్థానిక బీఆర్ అంబేడ్కర్ బాలుర గురు కుల పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కింద పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థు లకు నగదు బహుమతులు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య చేతుల మీదుగా ఎం.రే వంత్, నవీన్‌కుమార్, ఉదయ్‌కుమార్‌కు బహుతు లు అందించి సత్కరించారు. అలాగే ఇంటర్‌లో ఉత్త మ మార్కులు సాధించిన కోగిలి హరికృష్ణ,, హేమం త్, గణేష్‌కు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ మీరాసాహెబ్, ఏఎంసీ డైరక్టర్ సందానీ బాషా, స్థానిక నేత కొట్టు అశోక్ పాల్గొ న్నారు.



నాయుడుపేట: అంబేడ్కర్ బాలుర గురుకులంలో విద్యార్థులకు బహుమతులు



పూదేరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ



దక్కిలిలో పదోతరగతి విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



దొరవారిసత్రం : పూలతోట జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులకు సత్కారం



తడ : కేజీబీవీ పాఠశాలలో ఉత్తమ విద్యార్థినులతో ప్రజా ప్రతినిధులు



చిల్లకూరు : విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు తదితరులు

సమస్యల పరిష్కారానికే 'సురక్ష'

బాలాయపల్లి : (వెంకటగిరిరూరల్) : ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ అమలు చేస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో వలంటీర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు, అధి కారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జగ నన్న సురక్షను విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ నెల 23వ తేదీ నుంచి ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా తెలుసుకోవాలని సూచిం చారు. అర్హులకు పథకాలు అందకుంటే వెంటనే సం క్షేమ ఫలాలు అందజేయాలని స్పష్టం చేశారు. సమావే శంలో ఎంపీడీఓ రవీంద్రబాబు పాల్గొన్నారు.

పెళ్లకూరు : మండలంలోని సచివాలయాల ప్రత్యేకాధి కారుల ఆధ్వర్యంలో జగనన్న సురక్షపై శిక్షణ తరగ తులు నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్‌బాబు మాట్లా డుతూ వలంటీర్ల సహకారంతో ఈపథకాన్ని ప్రజలం దరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ ప్రవీణ, ఏఎస్ఓ మోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్ పాల్గొ న్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయసంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, కౌన్సిలర్ శంకరయ్య

వెంకటగిరి : జగనన్న సురక్ష పథకానికి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సంసిద్ధం కావాలని జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, కౌన్సిలర్ ఆరి శంకరయ్య కోరారు. సోమవారం స్థానిక సచివాల యంలో వారు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. నెలరోజులపాటు చిత్తశుద్ధితో జగనన్న సురక్షను చేపట్టాలని సూచిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాధమ్మ పాల్గొ న్నారు.



మాట్లాడుతున్న తహసిల్దార్ శ్రీనివాసరావ



మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌బాబు

వినతులపై సత్వరమే 'స్పందన'

చిల్లకూరు : స్పందన కార్యక్రమంలో ప్రజలు అందిం చిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిం చాలని తహసీల్దార్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో స్పం దన నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాగరమాలలో భూములు కోల్పోతున్న వారికి త్వరలోనే పరిహారం అందించనున్నట్లు వెల్లడిం చారు. చింతవరం రైతులు అధికంగా పరిహారం కోరు తున్నారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వివరించారు. పరిహారం సొమ్ము విడుదలైన తర్వాత వెంటనే భూసేకరణ పూర్తిచేయను న్నట్లు తెలిపారు.



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

పకడ్బందీగా తాగునీటి ఎద్దడి నివారణ

నాయుడుపేటటౌన్ : పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు మున్సి పల్ చైర్‌పర్సన్ కటకం దీపిక తెలిపారు. సోమవారం లోతువానిగుంట పోలీస్ క్వార్టర్స్ వద్ద కొత్తగా వేసిన బోరు పాయింట్ నుంచి తాగునీటి సరఫరాను ఆమె ప్రారంభించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం లోతువానిగుం టలో రెండు చోట్ల బోర్లు వేయించినట్లు వెల్లడిం చారు. మున్సిపాల్టీలో కొత్తగా విలీనమైన జువ్వల పాళెం, బిరదవాడ, శ్రీనివాసపురం, విన్నమాలలో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడు తున్నట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. కౌన్సిలర్ కాలగంధ సుమ, నాయకులు కాలగంధ సునీల్, అన్నమేటి చంద్రారెడ్డి పాల్గొన్నారు.



బోరును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక

'జగనన్నకు చెబుదాం' అర్జీలకు ప్రాధాన్యం

8సైదాపురం : జగనన్నకు చెబుదాం కార్యక్రమం లో ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.శ్రీని వాసులు తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం నిర్వహిం చారు. ప్రజలకు అన్ని శాఖల అధికారులు అం దుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటిక ప్పుడు పరిష్కరించాలని తహసీల్దార్ ఆదేశిం చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏఈ భాస్కర్, ఏఓ శివకుమార్, ఏఓ హైమావతి, ఏపీఎం రాధ పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్

ఎస్సీ వర్గీకరణే లక్ష్యం

సైదాపురం : ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా సుదీర్ఘ పోరా టం సాగిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షుడు మందా కృష్ణ మాదిగ తెలిపారు. సోమవారం సైదాపురంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొ న్నారు. అంబేడ్కర్, జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మంద కృష్ణ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీ కరణకు చట్టబద్ధత సాధించేందుకు త్వరలోనే చలో హైదరాబాద్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. స్వాతం త్ర్యం వచ్చి 76ఏళ్లు గడిచినా మాదిగలకు రిజర్వేషన్లు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమం లో బిక్షాలు, శ్రీనివాస్, శేషు,పెంచలయ్య, రవి, విజయలక్ష్మి, మనీషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

ఇళ్ల నిర్మాణం అడ్డుకోవడంపై ఫిర్యాదు

బాలాయపల్లి: (వెంకటగిరి రూరల్) : మండలం లోని చామనూరులో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మం జూరు చేస్తే, నిర్మాణ పనులను అటవీశాఖ అధికా రుల అడ్డుకుంటున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఈమేరకు తహసీల్దా ర్‌కు ఫిర్యాదు చేశారు. ఏడాది క్రితం ప్రభుత్వం ఇం టి స్థలాలు మంజూరు చేసిందని, అయితే అవి అట వీభూములుగా అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

విజిలెన్స్ తనిఖీలు

గూడూరు : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో సోమవారం సాయంత్రం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పురపాలక పరిధిలో వివిధ పనులకు సంబంధించిన వివరాలు, షాపిం గ్ కాంప్లెక్స్ సమాచారాన్ని కమిషనర్ సాయినాథ్ నుంచి సేకరించారు. ఈమేరకు పలు రికార్డులను పరిశీలించారు.

నిత్యాన్నదానానికి రూ.2లక్షల విరాళం



విరాళం అందిస్తున్న దాతలు

రాపూరు : పెనుశిల లక్ష్మీనరసింహస్వామివారి ఆల యంలో నిత్యాన్నదాన పథకానికి సోమవారం అన్న మయ్య జిల్లా రాజంపేట మండలం నూనెవారిపల్లె వెంకటసుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి సతీమణి నారాయ ణమ్మ రూ.2,02,232ల విరాళం అందించారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు అర్చకుడు వినోద్ స్వామి, సిబ్బంది పెంచలరెడ్డి తెలిపారు.

శ్మశానానికి దారి కోసం వినతి



అధికారులకు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

పెళ్లకూరు : మండలంలోని తాళ్వాయిపాడులో శ్మశానానికి వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. సోమవారం ఈ మేరకు తిరుపతి కలెక్టరేట్ స్పందనలో అధికారులకు వినతి పత్రం అందించారు. గ్రామానికి సమీపంలో జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టార ని, దీంతో శ్మశానానికి వెళ్లే మార్గం లేకుండా పోతోం దని పేర్కొన్నారు. అందువల్ల అక్కడ అండర్‌పాస్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు.

అవ్వాతాతలకు 'కంటి వెలుగు'



నేత్రపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

వెంకటగిరి : నేత్ర సంబంధిత సమస్యలతో బాధప డుతున్న వృద్ధులకు డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ఓ వరమని కౌన్సిలర్ ఏ.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక సచివాలయంలో వైఎస్సార్ కంటి వెలుగు కింద వృద్ధులకు నేత్ర పరీ క్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 60 ఏళ్లు పైబడిన వారికి ఉచితంగా వైద్యపరీక్షలు చేసి కళ్లజోళ్లు, ఆపరేషన్లు చేయిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మహేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా పరమేశ్వరి గ్రామోత్సవం



గ్రామోత్సవంలో మాతా పరమేశ్వరి అమ్మవారు

చిల్లకూరు : మండలకేంద్రంలో వెలసిన మాతా పర మేశ్వరి అమ్మవారి గ్రామోత్సవాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దళితవాడకు చెందిన యువత పర్యవేక్షణలో నాలుగు రోజుల నుంచి వైభవంగా అమ్మవారి కొలుపు చేపట్టారు. పలువురు మహిళలు ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండలో ప్రవేశించారున. అనంతరం పరమేశ్వరికి సారె సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిం చారు.

జగనన్న సారథ్యం.. అభివృద్ధే ధ్యేయం

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిలివేటి



నాయుడుపేటలో లబ్ధిదారుకు సంక్షేమ బావుటా అందిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేటటౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని బేరిపేట సచి వాలయ పరిధిలో నిర్వహించిన గడప గడ పకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొ న్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సం క్షేమ బావుటా బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెం టనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి జగనన్న సుపరిపాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్లు షేక్ రఫీ, జె.వెంకట కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మం డల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెం కట రమణారెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, రత్నశ్రీ, కో-ఆప్షన్ సభ్యుడు భవాన్ అనుదీప్, నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, డాక్టర్ అలీ, కె.చెంచయ్య, జి.సిద్ధయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, పెసల చెంగయ్య, షేక్ షరీఫ్, పి.రాజే ష్, దారా రవి, పి.రాహుల్, రహంతుల్లా, ఏ.బాబు, హెచ్.పృథ్వీచంద్, కళాచంద్ర, వెంకటేశ్వర్లు, భాస్కర్, రవీంద్ర రెడ్డి పాల్గొ న్నారు.

ఓజిలి: మండలంలోని మనవాలి గ్రామం లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభు త్వంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనను వివరిస్తూ లబ్ధిదారులకు సంక్షేమ బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలు సుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీల్లో 98.5శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమం లో జెడ్పీటీసీ సభ్యుడు గుంటమడుగు రవీం ద్రరాజు, ఎంపీడీఓ రజనీకాంత్, కార్యదర్శి సుధాకర్, సర్పంచ్ ముసులూరు వీరమ్మ, ఉప సర్పంచ్ హరిబాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కాటంరెడ్డి వేణురెడ్డి, అరవ భూమి రాజారెడ్డి, కాంటరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ముసులూరు కమలాకర్, మధురెడ్డి పాల్గొన్నారు.



ఓజిలి : లబ్ధిదారుకు బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య